# ఆంధ్రప్రదేశ్ వికలాంగుల నెట్‌వర్క్

వికలాంగులైన బడి ఈడు పిల్లల హక్కుల ప్రచారోద్యమంలో మనమందరం పాల్గొందాం

**వివిధ రకాల వైకల్యాలు కల్గిన బాల బాలికలందరు మన బడిలో చదవాల్సిందే**

**చదువుకు కావల్సిన వసతులన్ని కల్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వానిదే**

డిశెంబరు, 2002 లో భారత రాజ్యాంగము సవరించిన ప్రకారం 6 - 14 సంవత్సరములు గల బాల బాలికలందరికి ఉచిత మరియు నిర్భంధ విద్య ఒక ప్రాథమిక హక్కుగా కల్పించడం జరిగినది.

వికలాంగుల చట్టము - 1992 (సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ మరియు సంపూర్ణ భాగస్వామ్యము ) ప్రకారము వికలాంగులైన బాలబాలికలకు 18 సం॥లు వచ్చేవరకు తగిన చర్యలు చేపట్టాలి.

ప్రయాణ సౌకర్యాలు, పుస్తకములు మరియు స్టేషనరీ, నిర్దేశిత దుస్తులు, బోధనా పరికరములు, సహాయక సాధనములు, అంధవైకల్యము గల వారికి పాఠకుల సౌకర్యములు, శారీరక అంగవైకల్యము గల వారికి సహాయకుని సౌకర్యములు, ప్రత్యేక అధ్యాపక సౌకర్యములు, పాఠశాల ఆవరణలో వికలాంగుల పిల్లలకు అనకూల వసతి, నిర్మాణాత్మకమైన అవరోధములు తొలగించుట, మొదలైన సౌకర్యాలన్నింటికి నూటికి నూరుపాళ్ళు ఆర్ధిక సహాయమును అందించబడును.

1. వికలాంగులైన పిల్లలు పాఠశాలలకు వచ్చుటకు వీలుగా ప్రయాణ సౌకర్యములు లేదా ప్రత్యామ్నాయంగా వారి తల్లిదండ్రులకు / సంరక్షకులకు ఆర్ధిక వెసులుబాటు కల్పించాలి. రవాణా సౌకర్యములను ఏర్పాటుచేసేటప్పుడు వీల్‌ఛైర్ ఉపయోగించే వారికి అందుబాటులో ఉండాలి. మరియు ఇతర వివిధ రకాలైన వైకల్యం కల్గిన పిల్లలకు అనకూల సౌకర్యములను ఉపయోగించుకొనుటలో సరియగు సహాయమును సమకూర్చాలి. ఒకవేళ వికలాంగుల పిల్లల రవాణా సౌకర్యములను ఏర్పాటు చేయలేని పరిస్థితులలో వికలాంగ పిల్లల తల్లిదండ్రులు, సంఘముల ద్వారా స్వయం సహాయక సమూహముల ద్వారా పౌరుల సంక్షేమ సమూహముల ద్వారా అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలి.

2. **ఒకేషనల్ మరియు వృత్తిపరమైన శిక్షణయిచ్చుటకు వీలుగా పాఠశాలల, కాలేజీల లేదా ఇతర సంస్థలతో గల నిరాణాత్మకమైన అవరోధాలను తొలగించుట :-** ప్రస్తుతము కట్టుచున్న అన్ని క్రొత్త పాఠశాలల నిర్మాణములలోను మరియు వృధ్దుల కొరకు పొందుపర్చిన భారత ప్రభుత్వ మార్గ నిర్దేశిక సూత్రముల ప్రకారము, అవరోధరహితమగు విశిష్ట భాగములైనటువంటి, ర్యాంప్స్, హాండ్‌రైల్సు మరియు ఇతర సౌకర్యమును ఏర్పాటు చేయవల్సియున్నది. అవసరమైన నిర్మాణాత్మకమైన నమూనాలు/మార్పులు అర్హతలు గల సివిల్ ఇంజనీర్ల పర్యవేక్షణలో జరుపవల్సియున్నవి.

3. **పాఠశాలలకు వచ్చు వికలాంగులైన పిల్లకు పాఠ్యపుస్తకములు, అనుకూలమైన దుస్తులు మరియు ఇతర పరికరములు సమకూర్చుట :-** వికలాంగులైన పిల్లలు పాఠశాలలకు క్రమము తప్పకుండా వచ్చేవిధంగా ప్రోత్సహించుట కొరకు, వారికి పాఠ్యపుస్తకములు ఉచితంగా సమకూర్చాలి. ఐ.ఇ.డి.సి పధకములో సం॥నకు 400/- ప్రతి పిల్లవానికి, పుస్తకములు మరియు వ్రాత పరికరములు కొరకు గ్రాంటు - ఇన్ - ఎయిడ్ పథకం ద్వారా ఖర్చు చేయుటకు అవకాశం ఉంది.

4. **వికలాంగులైన పిల్లలు బోధనా మరియు నేర్చుకొనుటకు అవసరమైన సహాయ పరికరములు సమకూర్చాలి అవి :-** అంధ వికలాంగులైన పిల్లలకు - బ్రెయిలీ పుస్తకములు, టాకింగ్ పుస్తకములు, లెక్కల పరికరములు (కిట్స్), సైన్సుకిట్స్, స్పృహని తెలిపే ట్రైనింగ్ కిట్స్, నడకకి చేతి కర్రలు, మాట్లాడుటకు వీలగు సాఫ్ట్‌వేర్ మరియు కంప్యూటర్ హార్డ్‌వేర్, బోధించుటకు వీలుగా బ్రెయిలీ కీబోర్డ్స్ సౌకర్యం కల్పించాలి. వినికిడి లోపం గల వికలాంగులైన పిల్లలకు - క్లీనికల్ ఆడియోమీటర్, పోర్టబుల్ ఆడియో మీటర్ , స్పీచ్ ట్రైనర్, మైక్రో మీటర్ ఫర్ ఇయర్ మోల్డ్ మేకింగ్ ఫర్ స్పీచ్ అండ్ హియరింగ్ ఇంపెయిర్డ్ , స్పీచ్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ మరియు ఇతర సంబందిత ఆవశ్యక పరికరములు అందించాలి.

5. **వికలాంగులైన విధ్యార్థులకు ఉపకారవేతనములు మంజూరు చేయుట : -**

వికలాంగులలోనున్న మెరిట్‌ను అనుసరించి వారి విద్యకు అవసరమైన ఖర్చును ఉపకారవేతనం రూపంలో అందజేయాలి.

ఉపకారవేతనములు వికలాంగులైన విద్యార్థులకు ధనరూపమున నేరుగా ఇవ్వవచ్చును. లేదా పాఠశాలలకు మూల పెట్టుబడి ధనముగా (అండర్ రిటెన్ కాస్టి) ఇవ్వవచ్చును. ఉపకారవేతములను సమకూర్చు వికలాంగ విద్యార్థుల పట్టికను ప్రత్యేకంగా సూచించి అట్టి విద్యార్థుల పట్టికను తల్లిదండ్రుల - బోధకుల సమావేశంలో చర్చించాలి.

6. వికలాంగులైన పిల్లలను సరియగు ఉపాధి కల్పించుట గురించి తల్లిదండ్రుల యొక్క సమస్యల పరిష్కారము కొరకు ప్రతి పాఠశాలలో తల్లిదండ్రుల -బోధకుల సంఘము (పేరెంట్స్, టీచర్స్ అసోసియేషన్ ) స్థాపించవలసి ఉన్నది. తల్లిదండ్రుల - బోధకుల సమావేశములు క్రమబద్ధముగా జరుగునట్లు చర్యలు తీసుకోవాలి. ప్రత్యేక అవసరాలుగల పిల్లల వారి తల్లిదండ్రుల యొక్క సమస్యల పరిష్కారముకోసము ఏర్పాటుచేసే వేదికలో ఎస్.ఎస్.ఎ వారు ఏర్పాటు చేసిన పాఠశాలలు యాజమాన్య సంఘముల (కమిటీలు)ను మరియు గ్రామీణ విద్యా సంఘములను ఉపయోగించుకొనవల్సియున్నవి.

**7. అంధ విద్యార్థులకు మరియు తక్కువ దృష్టిగల విద్యార్థులకు కేవలం గణిత సంబంధమైన ప్రశ్నలు తొలగించుటకు, పరీక్షావిధానంలో తగిన మార్పులను చేయుట : -**

అంధత్వము, శారీరక అంగవైకల్యము మరియు డైస్లెక్సిక్ విద్యార్థులు ఎమేన్యుసిస్‌ను (ఒకరు చెబుతుండగా విని రాసేవారు) ఉపయోగించుకొనుటకు అనుమతించబడినది. అట్టి ఎమేన్యుసిస్ పరీక్షకు రాయుచున్న విద్యార్థి కంటే ఒక తరగతి తక్కువ విద్యార్థియై ఉండాలి. వికలాంగుల అభ్యర్థులు బాహ్య (ఎక్స్టర్నల్ ) పరీక్షలలో ప్రతి ప్రశ్నా పత్రమునకు అదనముగా ఒక గంట అనమతించటం. మూడవ భాషకు పరీక్ష రాయకుండా మినహాయింపు, అభ్యర్థులకు పరీక్షలను నిర్వహించు సెంటరు సూపరింటెండెంట్సుకు వీలైనంత వరకు గ్రౌండు ఫ్లోర్‌ను ఉపయోగించాల్సిందిగా నిర్దేశించడం.

**8. వికలాంగులైన పిల్లల సహాయార్థము నిర్ణీత పాఠ్య కార్యక్రమమును సవరించుట:-**

వికలాంగులైన పిల్లలను కూడ చదివించాలనే మిళిత విద్య (సమీకృత విద్య) సిద్ధాంతం దృష్టి పెట్టబడింది.
నిర్ణీత పాఠ్యకార్యక్రమములు వికలాంగుల పిల్లల అవసరములకు అనుగుణముగా అనభవజ్ఞులతో చర్చించి ఆ పిల్లలు రెగ్యులర్ క్లాస్ రూమ్‌లలో మిగిలిన పిల్లల తో కలిసి నేర్చుకొను విధముగా అవసరమయిన మార్పులు పెంపొందించవలయును. వికలాంగుల పిల్లలు (అనగా డైస్లెక్సిక్, బ్లైండ్ స్పాస్టిక్ మరియు అంధత్వలోపముగల పిల్లలు ) రెండింటిలో ఒక నిర్బంధిత భాషను ఎంచుకొనవచ్చు. అట్లు ఎంచుకొనబడిన భాష, త్రిభాషా సూత్రము యొక్క మూల సిద్ధాంతంకు అనుసరించి ఉండవలయును. వారు ఒక భాషతో పాటు ఈ క్రింద పేర్కొనబడిన సబ్జెక్టులలో నాల్గింటికి సంసిద్ధతను తెలుపవలెను. లెక్కలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సోషల్ సైన్స్, ఇంకొక భాష, మ్యూజిక్ పెయింటింగ్, హోమ్‌సైన్స్ మరియు ఇంట్రడక్టరీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ.

**9. వినికిడి లోపముగల విద్యార్థుల సమాయార్థము నిర్ణీత పాఠ్యకార్యక్రమములో భాగముగా ఒకే ఒక భాషను ఎన్నుకొనుటకు వీలుగా ఆ పాఠ్యకార్యక్రమమును తిరిగి పొందుపరుచుట: -**

దిబోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారి నిర్ణీత పాఠ్య కార్యక్రమములో భాగంగా వినికిడి లోపముగల విద్యార్థుల సహాయార్థము ఒకే ఒక భాషను ఎంచుకొనుటకు వీలుగా ఆ పాఠ్యంశములను మార్పును చేయవలెను. వికలాంగుల పిల్లలు మిగిలిన పిల్లలతో సమానముగా చదువుకొనుటకు వీలుగా అడ్డంకులను అవరోధములను తొలగించుచూ వారి చదువుకు సంబందించిన విషయములో ప్రభుత్వము, వాటి సంస్థలు, వికలాంగుల చట్టము 95-లోని 30 వ ప్రకరణము లో తెలుపబడిన సౌకర్యములను పొందుపర్చుచూ త్వరిత చర్యను తీసుకోవలయును.

వికలాంగుల హక్కులు బాలల హక్కులే


**Network of persons with disability organisations (NPdO)**
H. No 8-6-192/4/A, Behind Samrat honda showroom, Kothirampoor , Karimnagar - 505001
H. No 16-11-310/14/5/1 B, Malakpet, Hyderabad, Ph: 24559294, 24551017
Tel: 09440360507, 9140- 24559294, npdoap@gmail.com, npdo2npdo@yahoo.com